## క్లుప్తంగా

### ఓటర్ల జాబితా సరిచూసుకోండి


రాజకీయపార్టీల నాయకులతో మాట్లాడుతున్న రిటర్నింగ్ అధికారి

మెంటాడ(గజపతినగరం రూరల్): ఓటర్ల జాబితాను రాజకీయ పార్టీల నాయకులు సరిచూసుకోవాలని మండల ఎన్నికల రిటర్నింగ్ అధికారి వెంకటేశ్వరరావు సూచించారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో అన్ని రాజకీయ పార్టీల నాయకులతో మంగళవారం ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నియోజకవర్గంలో ఓటర్ల జాబితాపై ఇంటింట సర్వే చేశామని చెప్పారు. ఓటర్ల జాబితాలో వీవీపీల ఓట్లు ఉన్నవీ లేనిది పరిశీలించుకోవాలని చెప్పారు. అలాగే నెల్లిమర్ల గోదాంలో నిల్వచేసిన ఈవీఎంలను తనిఖీ చేస్తున్నట్లు తెలిపారు. తహసీల్దార్ అరుణ తదితరులు పాల్గొన్నారు.

### భవన నిర్మాణాల పరిశీలన



జామి సచివాలయ భవనాన్ని పరిశీలిస్తున్న డ్వామా పీడీ ఉమాపరమేశ్వరి

జామి: మండల కేంద్రంలో, కలగాడ గ్రామంలో సచివాలయ భవనాల నిర్మాణ పనులను జిల్లా డ్వామా పీడీ జి.ఉమాపరమేశ్వరి మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భవన నిర్మాణాల పనులు దాదాపు పూర్తయ్యాయని, మిగిలిన పనులను త్వరగా పూర్తి చేసి, ప్రారంభోత్సవాలకు సిద్ధం చేయాలని సంబంధిత కాంట్రాక్టర్లకు సూచించారు. బిల్లుల చెల్లింపుల్లో ఎలాంటి జాప్యమూ లేదన్నారు. ఆమె వెంట ఉపాధి హామీ ఏపీఓ కిరణ్మయి తదితరులు ఉన్నారు.

### పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం


ఆత్మీయ సమ్మేళనంలో జామి ఉన్నత పాఠశాల పూర్వవిద్యార్థులు

జామి: స్థానిక ఉన్నత పాఠశాలలో 1979–80 లో పదోతరగతి చదువుకుని, ఎక్కడెక్కడో వివిధ రంగాల్లో స్థిరపడిన వారంతా ఆత్మీయ సమ్మేళనం పేరిట అదే పాఠశాల వేదికగా మంగళవారం కలుసుకున్నారు. 43 ఏళ్ల తర్వాత కలుసుకోవడంతో ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకున్నారు. పాత జ్ఞాపకాలను నెమరవేసుకున్నారు. కుటుంబ సభ్యులు యోగక్షేమాలు తెలుసుకున్నారు. అప్పటి గురువులను ఘనంగా సన్మానించారు.అనంతరం సహపంక్తి భోజనాలు చేశారు.

### నేడు మండల సర్వసభ్య సమావేశం

కొత్తవలస: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ నీలంశెట్టి గోపెమ్మ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం బుధవారం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ వై.పద్మజ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. సమావేశానికి మండల అధికారులు, సర్పంచ్‌లు,ఎంపీటీసీలు హాజరు కావాలని కోరారు.

### గాయత్రీ దేవిగా కనకమహాలక్ష్మి

చీపురుపల్లి: దేవీన వరాత్రి ఉత్సవాల్లో భాగంగా స్థానిక కనకమహాలక్ష్మి ఆలయంలో మూడోరోజు మంగళవారం అమ్మవారికి అర్చకులు వైభవంగా పూజలు చేశారు. అమ్మవారు గాయత్రీ దేవిగా దర్శనమిచ్చారు. అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి అమ్మవారికి పూజలు చేశారు.


గాయత్రీ దేవి అలంకరణలో కనకమహాలక్ష్మి అమ్మవారు

### స్వయం ఉపాధికి సహకారం


చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే అప్పలనరసయ్య

బొండపల్లి: చిరు వ్యాపారాలు చేసుకునేందుకు ఔత్సాహికులకు ప్రభుత్వం అన్ని విధాలా చేయూత అందిస్తోందని, స్వయం ఉపాధి అవకాశాలు కల్పిస్తోందని ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య చెప్పారు. వెలుగు సమాఖ్య ఆధ్వర్యంలో పీఎంజీఎస్‌ఈవై పథకం కింద రుణసహాయానికి సంబంధించి మండలంలోని ముద్దురూకు చెందిన బాలి జగదీశ్వరరావుకు రూ.5 లక్షలు, పిన్నింటి సత్యవతికి రూ.1.65 లక్షలు, బాలి దేవికి రూ.2 లక్షల చెక్కులను స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం ఆయన అందజేశారు. ఎంపీపీ చల్లా చలంనాయుడు, జెడ్పీటీసీ రాపాక సూర్యప్రకాశరావు, ఏఎంసీ చైర్మన్ వేమలి ముత్యాలు నాయుడు, ఎంపీడీఓ రాజేంద్రప్రసాద్, ఏపీఎం కె.సులోచనాదేవి తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న ఆరోగ్య సురక్ష..

# ప్రజారోగ్యానికి రక్ష


కొత్తవలస: రామలింగాపురంలోని సురక్ష శిబిరంలో ఓపీ నమోదు వద్ద జనం రద్దీ


వేపాడ: శింగరాయి గ్రామంలో వైద్య పరీక్షలు చేయించుకుంటున్న జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు

జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా ప్రజలకు గ్రామాల్లోనే సూపర్‌స్పెషాలటీ వైద్య సేవలు అందిస్తున్నామని ప్రజాప్రతినిధులు నాయకులు అన్నారు. చీపురుపల్లి, గజపతినగరం, ఎస్. కోట నియోజకవర్గాల్లోని పలు గ్రామాల్లో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలను మంగళవారం నిర్వహించారు. ఈ శిబిరాలను జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, ఎంపీ బెల్లాన చంద్రశేఖర్, ఎస్.కోట ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు, ఎమ్మెల్సీలు పెనుమత్స సూర్యనారాయణరాజు(సురేష్‌బాబు), ఇందుకూరి రఘురాజు, వెలమ కార్పొరేషన్ చైర్మన్ నెక్కల నాయుడు బాబు, మంత్రి బొత్స సత్యనారాయణ తనయుడు డాక్టర్ సందీప్‌తో పాటు ఆయా మండలాల ఎంపీపీలు, జెడ్పీటీసీలు, ముఖ్యనాయకులు సందర్శించారు. ఈ సందర్భంగా ప్రజాప్రతి నిధులు మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ప్రజారోగ్యానికి రక్షలాంటిదని, ఈ శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. శిబిరాల్లో వైద్యసేవలు చేయించుకున్న వారిలో అవసరమైన వారికి మందుల కిట్లను, కళ్లద్దాలను ఉచితంగా అందజేశారు. శిబిరాల వద్ద ఐసీడీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పౌష్టికాహార ప్రదర్శన స్టాల్స్‌ను ప్రజాప్రతినిధులు సందర్శించారు. – సాక్షి నెట్‌వర్క్


చీపురుపల్లి: జి.అగ్రహారంలో రోగులతో మాట్లాడుతున్న ఎంపీ బెల్లాన చంద్రశేఖర్


కొత్తవలస: రామలింగాపురంలోని ఆరోగ్య సురక్ష శిబిరంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు


శృంగవరపుకోట: వెంకటరమణపేట శిబిరంలో మహిళకు మందులు అంజేస్తున్న ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు


చీపురుపల్లి: జి.అగ్రహారంలో మందుల కిట్లు పంపిణీ చేస్తున్న మంత్రి బొత్స సత్యనారాయణ తనయుడు సందీప్, ఎంపీ బెల్లాన తనయుడు వంశీకృష్ణ


గంట్యాడ: పెంటశ్రీరాంపురంలోని శిబిరంలో రోగికి చేస్తున్న ఈసీజీని పరిశీలిస్తున్న ఎమ్మెల్సీ సురేష్‌బాబు


దత్తిరాజేరు: మరడాంలో మహిళకు కళ్లద్దాలు అందజేస్తున్న ఎంపీపీ సింహాద్రి అప్పలనాయుడు


గుర్ల: పకీరుకిత్తలిలో నేత్రవైద్య శిబిరాన్ని పరిశీలిస్తున్న స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు


జామి: తాండ్రంగిలో వృద్ధురాలికి మందులు అందజేస్తున్న జెడ్పీటీసీ గొర్లె సరయు


లక్కవరపుకోట: పోతంపేటలో శిబిరానికి వచ్చిన వృద్ధురాలికి సహాయం చేస్తున్న ఎంపీపీ గేదెల శ్రీనివాసరావు

# అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజలకు వివరిద్దాం..

- వైఎస్సార్‌సీపీ నాయకులు, ప్రజాప్రతినిధులకు దిశానిర్దేశం చేసిన ఎమ్మెల్యే అప్పలనరసయ్య
- వైఎస్సార్‌సీపీ నియోజకవర్గస్థాయి సమావేశం రేపు
- 27న సామాజిక బస్సు యాత్ర, బహిరంగ సభ

గజపతినగరం: వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ఈ నాలుగున్నరేళ్లలో చేపట్టిన సంక్షేమం, అభివృద్ధిని 'ఎందుకు ఆంధ్రాకు జగనే కావాలి' కార్యక్రమం ద్వారా ప్రజలకు స్పష్టంగా వివరించనున్నామని ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య తెలిపారు. నియోజకవర్గంలోని అయిదు మండలాల ఎంపీపీలు,జెడ్పీటీసీలు, పార్టీ మండల అధ్యక్షులు,నాయకులు, ప్రజాప్రతినిధులతో స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ 'ఎందుకు ఆంధ్రాకు జగనే కావాలి' కార్యక్రమం నిర్వహణపై వైఎస్సార్‌సీపీ నాయకులు,ప్రజాప్రతినిధులకు దిశానిర్దేశం చేసేందుకు ఈనెల19న బొండపల్లి మండలం గొట్లాం గ్రామంలో నియోజకవర్గస్థాయి పార్టీ సమావేశం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. సమావేశానికి వైఎస్సార్‌సీపీ రీజినల్ కో–ఆర్డినేటర్ వై.వి.సుబ్బారెడ్డి, విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ,పార్టీ జిల్లా అధ్యక్షుడు, జెడ్పీ చైర్మన్ మజ్జిశ్రీనివాసరావు, ఎంపీ బెల్లాన చంద్రశేఖర్, ఎమ్మెల్సీలు డాక్టర్ పి.వి.వి.సూర్యనారాయణ రాజు(సురేష్ బాబు), రఘురాజు హాజరవుతారని చెప్పారు. ఎంపీపీలు, జెడ్పీటీసీలు, పార్టీ మండల అధ్యక్షులు, జేసీఎ స్,సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, నాయకులు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.


మాట్లాడుతున్న ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య

**27న బహిరంగసభ**

ఉత్తరాంధ్ర మంత్రుల సామాజిక బస్సుయాత్రకు సంబంధించిన బహిరంగసభ ఈనెల 27వ తేదీన గజపతినగరంలోని నాలుగు రోడ్ల కూడలి వద్ద ఉంటుందని, వైఎస్సార్‌సీపీ శ్రేణులు, ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ సురేష్ బాబు, పార్టీ సీనియర్ నాయకుడు నారాయణమూర్తిరాజు, జిల్లా ఎస్సీసెల్ అధ్యక్షుడు పీ రుబండి జైహింద్‌కుమార్, ఏఎంసీ చైర్మన్ వేమలి ముత్యాలనాయుడు,గంట్యాడ,దత్తిరాజే రు, బొండపల్లి, జామి మండలాల ఎంపీపీలు హైమావతి, సింహాద్రిఅప్పలనాయుడు, చలంనాయుడు, అరుణ, గజపతినగరం, బొండపల్లి, దత్తిరాజేరు, జామి, గంట్యాడ మండలాల పార్టీ అ ధ్యక్షులు బూడి వెంకటరావు,బి.చిన్నంనాయుడు, రాపాక కృష్ణార్జున, గొర్లె రవికుమార్, రంది రామునాయుడు, జెడ్పీటీసీలు సూర్యప్రకాష్,రాజేశ్వరి,నరసింహమూర్తి, జేసీఎస్ కన్వీనర్లు కనకల సుబ్రహ్మణ్యం, మహదేవ్ ఫణీంద్ర, పల్లి రఘు, రామసూర్యం,చందు, నాయకులు సురేష్, గురునాయుడు, కె.రామునాయుడు, పలు గ్రామా సర్పంచ్‌లు పాల్గొన్నారు.

### పార్టీ సమావేశ ఏర్పాట్లు పరిశీలన

బొండపల్లి: మండలంలోని గొట్లాం గ్రామంలోని సత్యఫంక్షన్ హాల్ వద్ద ఈనెల 19న నిర్వ హించనున్న గజపతినగరం వైఎస్సార్‌సీపీ విస్తృత స్థాయి సమావేశం ఏర్పాట్లును ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య మంగళవారం సాయంత్రం పరిశీలించారు. సమావేశానికి వైఎస్సార్‌సీపీ రీజినల్ కో–ఆర్డినేటర్ వై.వి.సుబ్బారెడ్డితో పాటు విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ, పార్టీ జిల్లా అధ్యక్షుడు మజ్జి శ్రీనివాసరావు హాజరు కానున్నట్లు తెలిపారు. ఆయన వెంట ఎంపీపీ చల్లా చలం నాయుడు,జెడ్పీటీసీ రాపాక సూర్యప్రకాశరావు, ఏఎంసీ చైర్మన్ వేమలి ముత్యాలునాయుడు, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర నాయకులు బి.వి.ప్రభూజీ, మండల పార్టీ అధ్యక్షుడు బొద్దల చిన్నంనాయుడు, జిల్లా నాయకుడు మీసాల తులసీరాం ,గొట్లాం పీఏసీఎస్ చైర్మన్ మహంతి రమణ,జేసీఎస్ మండల ఇన్‌చార్జి పల్లి రఘు పాల్గొన్నారు.


ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే అప్పలనరసయ్య

# పేదల ఆర్థికాభివృద్ధే ధ్యేయం


మహిళకు పథకాలను వివరిస్తున్న జెడ్పీ చైర్మన్ శ్రీనివాసరావు

- 'గడప గడపకు మన ప్రభుత్వం'లో జెడ్పీ చైర్మన్ శ్రీనివాసరావు

గుర్ల: పేదలు ఆర్థికంగా అభివృద్ధి సాధించాలని, వారి జీవన ప్రమాణాలు మెరుగుపరచడమే ధ్యేయంగా సీఎం వై.ఎస్.జగన్‌మోహన్ రెడ్డి అనేక పథకాలు అమలు చేస్తున్నారని జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీ నివాసరావు అన్నారు. మండలంలోని వల్లాపురంలో మంగళవారం 'గడపగడపకు మన ప్రభుత్వం' కార్యక్రమం నిర్వహించారు. ముందుగా గ్రామంలో నిర్వహించిన సభలో ఆయన మాట్లాడుతూ వల్లాపురం ప్రజలకు ఈనాలుగున్నరేళ్ల వైఎస్సార్‌సీపీ పాలనలో సంక్షేమ పథకాల ద్వారా సుమారు రూ.12 కోట్లు అందించామని చెప్పారు. ఎక్కడా రూపాయి అవినీతికి ఆస్కారం లేకుండా పథకాల నగదును నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేస్తున్న ఘనత సీ ఎం జగన్‌కే దక్కుతుందన్నారు. వచ్చే ఏడాది జనవరి నుంచి సామాజిక పింఛన్ నగదును రూ.3వేలకు పెంచనున్నట్లు తెలిపారు. ప్రతీ ఇంటికి మంచి చేస్తున్న సీఎం జగన్‌ను ప్రజలు మళ్లీ దీవించాలని కోరారు. ఎన్నికల సమయంలో తప్పుడు వాగ్దానాలు ఇవ్వడానికి వచ్చే టీడీపీ నేతలను నమ్మి మోసపోవద్దని సూచించారు. గ్రామంలో అభివృద్ధి పనులకు ఎంత నిధులు కావాలన్నా మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం ఇంటింటికీ వెళ్లి పథకాలను వివరించి, ప్రజల సమస్యలను తెలుసుకున్నారు. జెడ్పీటీసీ అప్పలనాయుడు, వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యవర్గ సభ్యుడు సన్యాసినాయుడు, డీఎల్‌డీఏ చైర్మన్ బంగారునాయుడు, వైస్ ఎంపీపీ తిరుపతిరావు, మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు స్వామినాయుడు, ఎంపీడీఓ కల్యాణి, తహసీల్దార్ పద్మావతి, వైఎస్సార్‌సీపీ నాయకులు మధుసూదనరావు, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

### వాకింగ్ ట్రాక్ పనుల పరిశీలన

చీపురుపల్లి: యువత, వాకర్స్ కోసం ఏర్పాటు చేస్తున్న జాగింగ్, వాకింగ్ ట్రాక్ పనులు త్వరితగతిన పూర్తి చేసే విధంగా చర్యలు చేపట్టాలని ఎంపీ బెల్లాన చంద్రశేఖర్ సూచించారు. స్థానిక జి.వి.ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో రూ.10 లక్షల ఎంపీ ల్యాడ్స్ నిధులతో చేపడుతున్న ఈ పనులను మంగళవారం ఆయన పరిశీలించారు. అక్కడున్న క్రీడాకారులు, యువత, ఉద్యోగాలకు శిక్షణ పొందు తున్న వారితో ఎంపీ మాట్లాడారు. అందరి విజ్ఞప్తి మేరకు ట్రాక్ నిర్మాణం కోసం రూ.10 లక్షలు మంజూరు చేసినట్లు చెప్పారు. నాణ్యతతో పనులు త్వరగా చేపట్టాలని సంబంధిత కాంట్రాక్టర్‌కు సూచించారు. ఆయన వెంట వైఎస్సార్‌సీపీ నాయకులు బెల్లాన వంశీకృష్ణ, పతివాడ రాజారావు, ముల్లు పైడిరాజు, ఇప్పిలి తిరుమల, ఆశయ సంస్థ అధ్యక్షుడు రెడ్డి రమణ, రెడ్డి జగదీష్, లక్ష్మణ తదితరులు ఎంపీ వెంట ఉన్నారు.


క్రీడాకారులతో మాట్లాడుతున్న ఎంపీ బెల్లాన చంద్రశేఖర్

### పల్లెల్లోనే డెంగీ నిర్ధారణ పరీక్ష

వేపాడ: జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాల్లో డెంగీ నిర్ధారణ ప్రాథమిక వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నట్టు జిల్లా మలేరియా నివారణ అధికారిణి వై.మణి తెలిపారు. శింగరాయిలో మంగళవారం జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానిక విలేకరులతో మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటివరకు 330 మలేరియా కేసులు, 372 డెంగీ కేసులు నమోదయ్యాయని, సకాలంలో వైద్యసేవలు అందడంతో బాధితులు కోలుకున్నారన్నారు. జిల్లాలో 17 గ్రామాలను హైరిస్క్ గ్రామాలుగా గుర్తించి రెండు పర్యాయాలు ఏసీఎంను పిచికారీ చేశామన్నారు. మలేరియా, డెంగీ నివారణ చర్యలపై ప్రజలకు క్షేత్రస్థాయిలో అవగాహన కల్పిస్తున్నామని చెప్పారు. డెంగీ ప్రాథమిక నిర్ధారణ పరీక్షలను పీహెచ్‌సీ, విలేజ్‌క్లినిక్ స్థాయిలో నిర్వహిస్తున్నామని తెలిపారు. గ్రామాల్లో ప్రతి శుక్రవారం డ్రైడే నిర్వహించాలని సిబ్బందికి సూచించామన్నారు. కార్యక్రమంలో వేపాడ పీహెచ్‌సీ సీహెచ్‌ఓ ఆంజనేయులు పాల్గొన్నారు.


వేపాడ: మలేరియా, డెంగీ కేసుల వివరాలను వెల్లడిస్తున్న జిల్లా మలేరియా నివారణ అధికారి మణి

### దుర్గమ్మను దర్శించుకున్న జెడ్పీ చైర్మన్

శృంగవరపుకోట: శరన్నవరాత్రులు సందర్భంగా స్థానిక దేవీ జంక్షన్‌లోని దుర్గమ్మ ఆలయంలో అమ్మవారిని జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు మంగళవారం దర్శించుకున్నారు. ఆలయ కమిటీ సభ్యులు, అర్చకులు ఆయనకు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అర్చకులు ఆశీర్వచనాలు అందించారు. జెడ్పీ చైర్మన్ వెంట ఎమ్మెల్సీ రఘురాజు, మాజీ ఎమ్మెల్యే హైమావతి, ఎంపీపీ సోమేశ్వరరావు, జెడ్పీటీసీ వెంకటలక్ష్మి, తదితరులు ఉన్నారు.


పూజలు చేస్తున్న జెడ్పీ చైర్మన్ శ్రీనివాసరావు తదితరులు

### నేడు 'గడప గడపకు మన ప్రభుత్వం'

మెరకముడిదాం: కొర్లాం గ్రామంలో బుధవారం సాయంత్రం 'గడపగడపకు మన ప్రభుత్వం' కార్యక్రమం, ఉదయం జగనన్న ఆరోగ్యసురక్ష వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ ఎం.రత్నం మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమాలకు జెడ్పీ చైర్మన్ మజ్జిశ్రీనివాసరావు హాజరుకానున్నారని, మండల అధికారులు, ప్రజాప్రతినిధులు హాజరుకావాలని కోరారు.

### అభివృద్ధి పనులను వేగవంతం చేయండి


మాట్లాడుతున్న ఎమ్మెల్యే అప్పలనరసయ్య

బొండపల్లి: అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో గ్రామాల్లో అభివృద్ధి పనులను, ప్రభుత్వ భవనాల నిర్మాణాలను వేగవంతం చేయాలని ఎమ్మెల్యే బొత్స అప్పల నరసయ్య సూచించారు. స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో ఎంపీపీ చల్లా చలంనాయుడు అధ్యక్షతన మంగళవారం నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశానికి ఎమ్మెల్యే అతిథిగా హాజరయ్యారు. శాఖల వారీగా ప్రగతి, సమస్యలపై అధికారులతో సమీక్షించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్ర మంలో గ్రామాల్లోని ప్రజాప్రతినిధులను భాగస్వాములను చేసి వైద్యశిబిరాలను విజయవంతం చేయాలని కోరారు. సచివాలయాల పరిధిలో నిర్వహించే వైద్య శిబిరాల్లో మెరుగైన వైద్యసేవలు అవసరమని వైద్యులు గుర్తించిన వారిని వైద్యుల సిఫార్సు మేరకు ఆస్పత్రులకు తరలించి చికిత్స అందేలా చూడాలన్నారు. గ్రామాల్లో సచివాలయాలు, రైతు భరోసాకేంద్రాలు, హెల్త్ వెల్‌నెస్ కేంద్రాల భవనాలను త్వరగా పూర్తిచేసి ప్రారంభోత్సవాలకు సిద్ధం చేయాలని పంచాయతీరాజ్ జేఈఈ కృష్ణమూర్తికి సూచించారు. మండలంలో ఇళ్లు మంజూరైన వారిలో ఇంకా నిర్మాణ పనులు ప్రారంభించని వారు 233 మంది వరకు ఉన్నారని, వారందరితో మాట్లాడి త్వరగా పనులు ప్రారంభించేలా చూడాలని, నిర్మాణాలకు ముందుకురాని వారి ఇళ్లను రద్దు చేసి, కొత్తగా దరఖాస్తు చేసుకున్న వారికి మంజూరు చేయాలని హౌసింగ్ ఏఈఈ రమణమూర్తి రాజుకు సూచించారు. కొత్తగా ఇళ్లకు దరఖాస్తు చేసుకున్న 335 మందికి ఇళ్ల నిర్మాణాలకు అనుమతులు మంజూరు చేయాలని చెప్పారు. ఏయే గ్రామాల్లో విద్యుత్ లోవోల్టేజ్ సమస్య ఉందో గుర్తించి, అవసరమైన చోట ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపించాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. ఎంపీపీ చలంనాయుడు, జెడ్పీటీసీ సూర్యప్రకాశరావు, ఏఎంసీ చైర్మన్ ముత్యాలునాయుడు, తహసీల్దార్ ప్రసాదరావు, ఎంపీడీఓ వై.వి.రాజేంద్రప్రసా ద్, ఏఓ వెంకటరమణ, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.